

రంగువల్లులను తిలకిస్తున్న కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు



తృతీయ బహుమతి విజేత పి. సరిత, ద్వితీయ బహుమతి విజేత జి.నాగలక్ష్మి, ప్రథమ బహుమతి విజేత జి.వరలక్ష్మికి నగదు బహుమతి అందజేస్తున్న కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ ఏఎంహెచ్ఓ లావణ్య



ముగ్గులు వేస్తున్న మహిళలు

ముందే వచ్చిన సంక్రాంతి

- ముగ్గు వేసిన హయత్‌నగర్ సర్కిల్ ఏఎంహెచ్ఓ లావణ్య..
- మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి: వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



పోటీల్లో ముగ్గులు వేస్తున్న జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ ఏఎంహెచ్ఓ లావణ్య



ఎయిమ్స్ గిఫ్ట్‌హ్యాంపర్‌ను అయితగోని విజయలక్ష్మికి అందజేస్తున్న అతిథులు

వనస్థలిపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గులు.. (పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగుళూరు.. రియల్ పార్టనర్: స్వర్గసీమ సుకేతన") ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని చత్రపతి శివాజీ క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్‌ల పరిధిలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఆడపడుచులు వేసిన రంగవల్లులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రాదాయాలను కాపాడుకోవాలని అన్నారు. సంక్రాంతి పర్వదినంను పురష్కరించుకొని ప్రతి ఏటా 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళాలోకంలో స్ఫూర్తి నింపడం అభినందనీయమని అన్నారు. ముత్యాల ముగ్గుల పోటీలతో వారం ముందే సంక్రాంతి సందడి కనిపిస్తుందన్నారు. మహిళలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఉల్లాసంగా ముగ్గులు వేయించే సంస్కృతికి శ్రీకారం చుట్టిన ఘనత 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'కు దక్కిందన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న 'ఆంధ్రజ్యోతి' యాజమాన్యం, రిపోర్టర్లు, సిబ్బందిని ఆయన అభినందించారు. ముగ్గుల పోటీల్లో స్వయంగా పాల్గొని ముగ్గులు వేసిన హయత్‌నగర్ సర్కిల్ ఏఎంహెచ్ఓ లావణ్య చూపరులను ఆకట్టుకుంది.



ముగ్గులు వేస్తున్న మహిళలు



ముగ్గుల పోటీలలో రంగవల్లులను తిలకిస్తున్న కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

విజేతలు వీరే...

ముత్యాల ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి జి.వరలక్ష్మి (6వేల రూపాయలు), ద్వితీయ బహుమతి జి.నాగలక్ష్మి, (4వేల రూపాయలు), తృతీయ బహుమతి పి.సరిత(3వేల రూపాయలు)లకు నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పోటీల్లో ప్రతిభ కనబర్చిన జి. విజయలక్ష్మి, జీ. సుజాత, కె.మమత, పి. జాహ్నవి, కె. ప్రత్యూష, కె. లావణ్య, ఎన్.అనిత, శ్రీలక్ష్మి, అనూరాధ, పి. అక్షయ, టీకే తనూజ, బి. మేరి, టి. జ్యోతి, ఎం. మేఘ, స్నేహితారెడ్డి, సుష్మితారెడ్డి, ఎస్. ధనలక్ష్మి, ఎస్. తేజస్వీ, ఏ. విజయలక్ష్మి, రాజేశ్వరిలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎయిమ్స్ లోగో వేసిన అయితగోని విజయలక్ష్మికి ఎయిమ్స్ గిఫ్ట్ హ్యాంపర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి క్రైమ్ స్టాఫర్ శ్రీనివాస్, సీనియర్ సబ్ ఎడిటర్ మధుసూధన్‌రెడ్డి, ఎల్బీనగర్ జోన్ ఇంచార్జీ ప్రవీణ్ కుమార్, రిపోర్టర్లు భుజంగరెడ్డి, జంగయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింహ్మారావు, రవీందర్ రెడ్డి, హంసరాజు, వెంకటేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, చక్రధర్, చంద్రశేఖర్, యాడ్స్ ఇంచార్జీ చేగోని రాజు గౌడ్, సర్కిలేషన్ ఎస్ ఆర్ రమేష్, హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, నాయకులు కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రేవతి, చిన్న యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దురిశెట్టి

తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల్లోని డేటాను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం, మలక్‌పేట్ నియోజకవర్గానికి సంబంధించి ఆజంనగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తుల డేటా నమోదు కేంద్రాలను కలెక్టర్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటా నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీవో రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్యవైశ్య సంఘం బాలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఆదివారం జిల్లెలగూడలోని ఓ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి ఆవిష్కరించారు. - సరూర్‌నగర్, ఆంధ్రజ్యోతి

ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

సైదాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్న సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభించారని భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆస్మాన్‌ఘడ్ భూలక్ష్మీనగర్‌లో సైదాబాద్ కార్పొరేటర్ అరుణా రవిందర్ రెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాల అవగాహనకు ఈ యాత్ర దేశవ్యాప్తంగా కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవిందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌డీఎల్‌కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు

డీఆర్‌డీఎల్ కాలనీ కార్యవర్గం

చంపాపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని డీఆర్‌డీఎల్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా కె.రాంప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిగా కె.యాదవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.రాజేంద్రప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.సాయికుమార్, జయింట్ సెక్రటరీగా వి.రమేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఏ.సోమశేఖర్, డాక్టర్ దర్శన్, యం.రాజుగుప్తా, బి.వెంకటగుప్తాలను ఎన్నుకున్నారు.

పేదల పాలిట సీఎం సహాయనిధి వరం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పేదల పాలిట సీఎం సహాయనిధి వరంలా మారిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు బ్యాంక్ కాలనీకి చెందిన బి. నందిని ఆరోగ్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి ద్వారా మంజూరీ అయిన రూ. 2లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా వేలాది మంది పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ గంట అనుపమాలక్ష్మారెడ్డి, లయన్ సంతోష్ గౌడ్, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఎమ్మెల్యేను కలిసిన మైత్రీకుటీర్ కాలనీ వాసులు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని తొర్రూర్‌లోని క్యాంపు కార్యాలయంలో పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెంలోని మైత్రీ కుటీర్ కాలనీ వాసులు కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంప నాగరాజు, కోశాధికారి కోటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట తప్పిన హెచ్ఎండీఏ.. జాడలేని అభివృద్ధి

- తొర్రూర్ లేఅవుట్ ప్లాట్ల యజమానుల ఆగ్రహం

హయత్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మొదటి దశ వేలం పాటలో ప్లాట్లు దక్కించుకున్న 18 నెలల లోపు లేఅవుట్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పిన హెచ్ఎండీఏ మాట తప్పిందని తొర్రూర్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో ప్లాట్లు దక్కించుకున్న యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం తొర్రూర్ హెచ్ఎండీఏ లేఅవుట్ ప్లాట్ల యజమానుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ రాక్ హిల్స్ కంట్రీ అసోసియోషన్ అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ బ్రోచర్‌లో చెప్పిటన్లుగా అభివృద్ధి చేయలేదని అన్నారు. 18 నెలలు పూర్తయినా ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయని తెలిపారు. మూడు విడతలుగా ప్లాట్లు విక్రయించిన అధికారులు అభివృద్ధిని ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటి వరకు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, మంచి నీటి వ్యవస్థను ఏర్పాటు చేయలేదన్నారు. అనుకున్న సమయానికి డబ్బులు చెల్లించని ప్లాట్ల యజమానుల వద్ద వడ్డీతో సహా డబ్బులు వసూలు చేసిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి లేఅవుట్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ కార్యదర్శి అనీల్‌రెడ్డి, సుధీర్ బాబుతో పాటు ప్లాట్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ పకడ్బందీగా చేపట్టాలి

సరూర్‌నగర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): వారం రోజుల పాటు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఆరు గ్యారంటీల దరఖాస్తుల వివరాలను పకడ్బందీగా కంప్యూటరీకరించాలని బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి టెక్నికల్ సిబ్బందికి సూచించారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు సంబంధించిన దరఖాస్తుల డేటాను నాదర్‌గుల్‌లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటరీకరిస్తున్నారు. ఈ క్రమంలో మేయర్ పారిజాతారెడ్డి ఆదివారం కమిషనర్ బి.సుమన్‌రావుతో కలిసి కళాశాలకు వెళ్లి డేటాఎంట్రీ పక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజా పాలన ఎస్‌వో రాజేశ్వర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మునిసిపల్ మేనేజర్ నాగేశ్‌బాబు పాల్గొన్నారు.



డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న మేయర్ పారిజాతారెడ్డి, కమిషనర్ సుమన్‌రావు

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం

చంపాపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) రాష్ట్ర శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి సక్రునాయక్ తెలిపారు. ఎన్నికల అధికారి జీహెచ్ఎం చెన్నూరి వెంకట విక్రమాదిత్య సమక్షంలో 2024-26 సంవత్సరానికి గానూ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా మేరోజు బ్రహ్మచారి, గౌరవాధ్యక్షుడిగా విశ్వనాథంగుప్తా, రాష్ట్ర అసోషియేటెడ్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి ప్రకాష్‌గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బుచ్చిరాములు, కోశాధికారిగా నర్సింహా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సక్రునాయక్‌లను ఎన్నుకున్నారు.

'ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి'

చంపాపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇస్రో శాస్త్రవేత్త రఘునందన్ అన్నారు. హస్తినాపురం డివిజన్ సాగర్‌రోడ్‌లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం రాత్రి నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా రఘునందన్, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడు, పాఠశాల చైర్మన్ జగన్మోహన్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. నేడు ఇస్రో చేపట్టిన ఆదిత్య ఎల్‌వన్ మిషన్ హాల్ ఆర్బిట్‌లోకి చేరుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈఓ మదన్‌మోహన్‌రావు, ఫైనాన్స్ డైరెక్టర్ రామారావు, ప్రిన్సిపాల్ రమణి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

చంపాపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్‌రెడ్డి, పి.రవీందర్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి హాజరై పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా-2024 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని నూతన ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు.



అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు సత్కారం

రవీంద్రభారతి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరొందిన ప్రసాద్‌కుమార్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికవడం అభినందనీయమని వక్తలు అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో గోల్కొండ సాహితీ కళాసమితి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్య సాధన ఫౌండేషన్ సాంస్కృతిక, సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు సన్మాన సభ నిర్వహించారు. నిర్వాహకులు డా.అర్ధచంద్రప్రకాశ్‌రెడ్డి, ప్రొఫెసర్ భాగయ్య, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, బొల్లాద్ రాఘవేంద్రాచార్యులు, పి.బడేసాబ్, ప్రజ్ఞారాజులు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు,బలహీన వర్గాల నుంచి అత్యున్నతస్థాయికి ఎదిగిన తీరు ఆదర్శప్రాయమని అన్నారు. గడ్డం ప్రసాద్ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి సన్మానం చేయడం ఆనందకరమని అన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్ 11వ వార్షికోత్సవం

చంపాపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని చంపాపేట్‌లో ఉన్న భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్ 11వ వార్షికోత్సవం శనివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి డీఆర్‌డీవో శాస్త్రవేత్త సూర్యకిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల జోనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంకమ్మ రావు, ప్రిన్సిపల్ ప్రీతా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

సైదాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): శంకేశ్వర్ బజారు నాలా పక్కన నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలంటూ శంకేశ్వర్ బస్తీవాసులు సైదాబాద్ మండల తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణం చేపడితే వరద ముంపు తీవ్రంగా ఏర్పడి కాలనీ జలమయంగా మారే ఆవకాశం ఉందని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేయాలని బస్తీ సంఘం నేత ఎడవల్లి నర్సింహ, బస్తీవాసులు కోరారు.

చెన్నూరు ఎమ్మెల్యేకు సన్మానం



చంపాపేటలో జరిగిన జాతీయ మాలల ఐక్యవేదిక అలైబలై కార్యక్రమంలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని తెలంగాణ మాలల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక నాయకులు నాలుకల నర్సింగ్‌రావు, కృష్ణప్రకాష్, జంగ్లీకిషన్, తునికి పద్మాకర్, మొగిళ్ల మల్లేష్, నల్లాల సత్యం తదితరులు పాల్గొన్నారు. -ఎల్బీనగర్,ఆంధ్రజ్యోతి